# మోసగాళ్లతో జాగ్రత్తగా ఉండాలి

- సిరికొండ మండలంలో ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ పర్యటన
- సోంపెల్లి, పొన్న, దాబాలో 200 మంది చేరిక



ఇచ్చోడ : దాబాలో మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 8 : ఎన్నికలు వచ్చాయంటే గ్రామాల్లో తిరుగుతూ మాయ మాటలు చెప్పి మోసం చేసే వారితో జాగ్రత్తగా ఉండాలని, బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు చూసి కారు గుర్తుకు ఓటేయాలని బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ అన్నారు. బుధవారం సిరికొండ మండలంలోని పొన్న, హీరపూర్, దాబా(బీ), బొజ్జుగూడ, సోంపెల్లి, దోబిగూడ గ్రామాల్లో జాదవ్ అనిల్ ప్రచారం చేశారు. అంతకు ముందు శివాజీ, అంబేద్కర్, కుమ్రం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేసీఆర్ విడుదల చేసిన మ్యానిఫెస్టోకు ఆకర్షితులై బీజేపీ నుంచి సోంపెల్లి గ్రామానికి చెందిన ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాదవ్ అనిల్ మాట్లాడుతూ కేసీఆర్ నేతృత్వంలో ఏ వర్గానికి విస్మరించకుండా సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికీ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని పథకాల గురించి వివరించారు. కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పొన్న, సోంపెల్లి సర్పంచ్‌లు చంద్రకళ, శాంతాబాయి, సోంపెల్లి ఎంపీటీసీ సూర్యప్రకాశ్, బీఆర్ఎస్ నాయకులు సూర్యకాంత్, పెంటన్న, ఏక్బాల్, ఉప సర్పంచ్ చిన్న రాజన్న, ఎంపీపీ నిమ్మల ప్రీతమ్‌రెడ్డి, మండలాధ్యక్షులు కృష్ణారెడ్డి, ముండే పాండు, ఎంపీటీసీ సుభాష్, మాజీ మండలాధ్యక్షుడు మెరాజ్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ నార్వాడే రమేశ్, ఉపసర్పంచ్ శిరీష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దయాకర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, గంగాధర్, ఎంపీటీసీ వెంకటేశ్, నాయకులు జాదవ్ విక్రమ్, రాందాస్ రాథోడ్, జనార్దన్, కలీం, సచిన్ జాదవ్, గోనె లక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇచ్చోడ : సోంపెల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

## ఎంపీపీ కుటుంబ సమేతంగా ఇంటింటి ప్రచారం



బేల్సరిరాంపూర్‌లో కుటుంబ సమేతంగా ప్రచారం చేస్తున్న ఎంపీపీ

భీంపూర్, నవంబర్ 8 : భీంపూర్ ఎంపీపీ కుడిమెత రత్నప్రభ, భర్త సంతోష్ వారి చిన్న బాబును పట్టుకుని బుధవారం బేల్సరిరాంపూర్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఆదివాసులకు బీఆర్ఎస్ సర్కారు చేసిన ప్రగతి పనులు, పథకాలను వివరించారు. బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీలు డిపాజిట్లు కూడా కోల్పోతాయన్నారు.

## గిరిజన గూడేల్లో దండారీ ఉత్సవాలు

బోథ్, నవంబర్ 8 : బోథ్ మండలంలోని అందూర్, మందబొగూడ, సాంగ్వి, పట్నాపూర్, నిగిని గ్రామాల్లో దండారీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ పట్నాపూర్‌లో నిర్వహించిన దండారీ ఉత్సవాల్లో పాల్గొన్నారు. గుస్సాడీ టోపీ ధరించి వారితో కలిసి నృత్యాలు చేశారు. అలాగే పట్నాపూర్ ఉత్సవాల్లో బోథ్ పీఏసీఎస్ చైర్మన్ ప్రశాంత్, శ్రీధర్‌రెడ్డి, గొడం జుగదిరావ్, సుగుణ, కొడప విజయ్, పంద్రం శంకర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలు, దవాఖానాలు తనిఖీ

ఇచ్చోడ, నవంబర్ 8: మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలు, దవాఖానాలను బుధవారం డీపీవో శ్రీనివాస్ తనిఖీ చేశారు. వీటికి సంబంధించి కొలతలు తీసుకొని గ్రామ పంచాయతీకి రుసుము చెల్లించాలని తెలిపారు. పాఠశాలలు, దవాఖానాల్లో పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆయన వెంట ఎంపీవో రమేశ్ బాబు, పంచాయతీ ఈవో సూర్యప్రకాశ్, మాజీ సర్పంచ్ దేవన్న, జీపీ సిబ్బంది ఉన్నారు.



బజార్‌హత్నూర్: రాంనగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సొనాలలో మ్యానిఫెస్టో గురించి వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- నియోజకవర్గంలో జోరుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

బజార్‌హత్నూర్, నవంబర్ 8 : అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ అజెండా అని పార్టీ నాయకులు డుబ్బుల చంద్రశేఖర్, నానం రమణ అన్నారు. బుధవారం మండలంలోని రాంగనగర్, జాతర్ల, జల్లుగూడ, రాంపూర్, దేగామ గ్రామాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యలో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు ఓటేసి బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జాతర్ల సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ ఈశ్వర్, పాక్స్ చైర్మన్ మేకల వెంకన్న, నాయకులు చిల్కూరి భూమయ్య, కొత్త శంకర్, గణేశ్, దీశి రమణ, చట్ల ఉత్తమ్, సాయన్న, మల్లేశ్, మడిగే రమేశ్, తాండ్ర శ్రీనివాస్, అజయ్, జాంసింగ్ పాల్గొన్నారు.

### ఆదివాసీ గ్రామాల్లో అభివృద్ధి చేసి చూపించాం


బోథ్, నవంబర్ 8: బీఆర్ఎస్ హయాంలో ఆదివాసీ గ్రామాల్లో అభివృద్ధి చేసి చూపించామని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని మందబొగూడ, పట్నాపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక వసతులైన సీసీరోడ్లు, డ్రైనేజీలు, వ్యవసాయ భూముల్లో బోర్లు వంటి వాటిని చేసి చూపించామన్నారు.కారు గుర్తు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పంద్రం సుగుణ, ఎంపీటీసీ అమరావతి, పీఏసీఎస్ చైర్మన్ ప్రశాంత్, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు బీ శ్రీధర్‌రెడ్డి, అల్లకొండ ప్రశాంత్, పాల్గొన్నారు.

### హామీల అమలు కేసీఆర్‌తోనే సాధ్యం...

ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం కేసీఆర్‌తోనే సాధ్యమని ఆత్మ చైర్మన్ మల్లెపూల సుభాష్ అన్నారు. రఘునాథ్‌పూర్, నారాయణపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. అభివృద్ధి పథకాలతో పాటు అధికారంలోకి వస్తే ఆచరణలో పెట్టే పథకాలను వివరించారు. ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బుచ్చన్న, దేవీదాస్, గంగాధర్, గోపాల్, పాల్గొన్నారు.

### భారీ మెజార్టీతో గెలిపించాలి

సొనాల, నవంబర్ 8 : కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మాణ్ సింగ్, సొనాల బీఆర్ఎస్ కమిటీ అధ్యక్షుడు సోమన్న కోరారు. సొనాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అమృత్ రావ్, నాయకులు సంఘపాల్, రాజారాం, వినిత్, శంకర్, రమాకాంత్, పోతన్న, రమేశ్, మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



బోథ్: రఘునాథ్‌పూర్‌లో కారు గుర్తుకు ఓటేయాలని చూపుతున్న ఆత్మ చైర్మన్ సుభాష్, నాయకులు

### తాంసిలో..

తాంసి, నవంబర్ 8 : అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొత్త పుంతలు తొక్కించిన సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ మండల మాజీ కన్వీనర్, సర్పంచ్ స్వప్నారత్నప్రకాశ్ అన్నారు. మండల కేంద్రంలో బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు విలాస్, కల్యాణ్, ముత్తన్న, ప్రసాద్, వెంకట్‌రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, దాస్, ఆడెల్లు, రజినీకాంత్ రెడ్డి, లింగన్న, రాహుల్ రెడ్డి, రాము, అశోక్, కైలాస్, పరంగత్ రెడ్డి, సాయి, రాజు, భగవాండ్లు పాల్గొన్నారు.




తాంసిలో మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### కోట గ్రామంలో..

సొనాల, నవంబర్ 8 : సొనాల మండలం కోట గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పూజ-సంగ్రామ్, సదానందం, నాయకులు శంకర్, జీవన్, సంతోష్, నారాయణ, శ్రీధర్ రెడ్డి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### కారు గుర్తుకు ఓటేయండి

భీంపూర్, నవంబర్ 8 : ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని భీంపూర్ జడ్పీటీసీ కుమ్ర సుధాకర్ అన్నారు. మండలంలోని భగవాన్‌పురా, మందపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, జిల్లా ప్రతినిధులు గడ్డం లస్మన్న, జీ నరేందర్‌యాదవ్, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్, అనిల్, ధరమ్‌సింగ్, జహూర్‌అహ్మద్, సంతోష్, కపిల్, తదితరులు పాల్గొన్నారు.



భీంపూర్ : రాంపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### పేదలకు అండగా సంక్షేమ పథకాలు

నేరడిగొండ, నవంబర్ 8 :పేదలకు అండగా నిలిచేది. సంక్షేమ పథకాలు అమలు చేసిది బీఆర్ఎస్ మాత్రమేనని పార్టీ మండల కన్వినర్ అల్లూరి శివారెడ్డి, ఎంపీపీ రాథోడ్ సజన్ అన్నారు. బుధవారం మండలంలోని ఆరెపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో నేరడిగొండ వీడీసీ చైర్మన్ ఎలేటి రవీందర్ రెడ్డి, వైస్ఎంపీపీ మహేందర్‌రెడ్డి, సర్పంచ్ విశాల్‌కుమార్, నాయకులు లచ్చన్న, శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ ఉప్పు పోశెట్టి, రాథోడ్ సురేందర్, ఆడెపు రమేశ్, మద్దెల నారాయణ, గులాబ్‌సింగ్, కొయ్యాడి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



నేరడిగొండ : ఆరెపల్లిలో మ్యానిఫెస్టోను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బోథ్: మందబొగూడలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ తుల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్